పాట్నా హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

న్యాయమూర్తి గున్ను అనుపమా చక్రవర్తికి మొక్క అందజేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 29 : బీహారు రాజధాని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి సిద్దిపేట జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆదివారం హరిత మినర్వా హోటల్‌లో కలెక్టర్ మనుచౌదరి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పలు దేవాలయాలు సందర్శించనున్న నేపథ్యంలో మార్గమధ్యలో హరిత హోటల్‌లో తేనీటి విందు ఆల్పాహారం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ న్యాయమూర్తి దంపతులకు నకాషి చిత్ర కళ, శైలిక్రుత రూప ప్రాముఖ్యతను తెలుపుతూ చేర్యాల పెయింటింగ్ ను బహూమతి అందజేశారు.

భగీరథ పైపులైన్ లీకేజీ .. ఉబికి వస్తున్న నీరు



మిరుదొడ్డిలో బీటీ రోడ్డు పైకి ఉబికి వస్తున్న మిషన్ భగీరథ నీళ్లు

మిరుదొడ్డి, డిసెంబర్ 29 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌లో వారం రోజుల నుంచి మిషన్ భగీరథ పైపులైన్ పగిలి లీకై తుంది. పైపులైన్ లీక్ కావడంతో ఛత్రపతి శివాజీ నుంచి అందె రోడ్డు వరకు నూతనంగా వేసిన బీటీ రోడ్డు ప్రదేశంలో చుట్టూ నాలుగు మీటర్ల వరకు పగుళ్లు ఏర్ప డ్డాయి. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా ఉదయం, సాయంత్రం సమయాల్లో టౌన్‌లోని ప్రజలకు మంచి నీటిని వదిలిన క్రమంలో బీటీ రోడ్డు కింది నుంచి మట్టి ద్వారా నీరు వెళ్తూ పైకి ఉబికి వస్తుంది. ట్యాంకు వద్ద నీటి విడుదలను బంద్ చేయగానే కలుషితమైన నీరు పైపుల్లోకి తిరికి వెళ్లి నీళ్లు వదిలినప్పుడు మళ్లీ అవే నీళ్లు మాకు నల్లాల ద్వారా ఇండ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నీటి లీకేజీపై మిషన్ భగీరథ అధికారులకు సమీప ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాపై అధికారులు పటించుకొని పైపులైన్ లీకేజీని సరి చేసి మిషన భగీరథ నీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మిరుదొడ్డి టౌన్ ప్రజలు కోరుతున్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఎన్నిక

ఎన్నికైన బ్రహ్మణ సేవా సమాఖ్య కార్యవర్గం

గజ్వేల్, డిసెంబర్ 29 : గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య 2025-28 గాను ఆదివారం ఎన్నికలను పట్టణంలో ని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనున్నుకున్నారు. అధ్యక్షుడిగా దేశపతి శంకరశర్మ, ఉపాధ్యక్షుడిగా రాయరావు విశ్వేశ్వరరావు, రాయపోలు వెంకటేశ్వరశర్మ, ప్రధాన కార్యదర్శిగా రేవల్లి రవీందర్‌రావు, సహాయ కార్యదర్శులుగా కొడకండ్ల రామదత్తుశర్మ, నల్లదీగ వరదాచార్యులు, కోశాధికారిగా విఠా ల కృష్ణమూర్తిశర్మను ఎనుకున్నారు. యువ పరిషత్ అధ్యక్షుడిగా విఠాల సాయికృష్ణశర్మ, కార్యదర్శిగా నందగిరి శ్యాం ప్రసాద్‌శర్మ, కోశాధికారిగా మామూరాల రాఘవేంద్రశర్మ, ఉపాధ్యక్షుడి దేశాయి కార్తీక్‌శర్మ, సభ్యులుగా విఠాల నృసింహశర్మ, జాలిగామ సుధాకర్‌శర్మ, బెజుగామ నాగేందర్‌రావు, రేవల్ల జితేందర్‌రావు, బండారు రాంప్రసాద్‌రావు, హన్మంతరావు, నందబాలశర్మ, శ్రీనివాసచార్యులు, శ్రీనివాసశర్మలను ఎనుకున్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖోకు హుస్నాబాద్ క్రీడాకారులు

కాంసాని సురేశ్, చెప్యాల విజయ్

హుస్నాబాద్, డిసెంబర్ 29: జిల్లా స్థా యి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు హుస్నాబాద్‌కు చెంది న కాంసాని సురేశ్, చెప్యాల విజయ్ ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రావుల శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వర కు సిద్దిపేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో వీరు సత్తాచాటారని, వరంగల్‌లో 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో సిద్దిపేట జిల్లా తరపును ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన పేర్కొన్నారు. పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ డిక్లరేషన్‌పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

గజ్వేల్, డిసెంబర్ 29 : ప్రభుత్వం ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది పాలన గడిచిన ఎందుకు బీసీ డిక్లరేషన్‌పై స్పష్టత ఇవ్వడంలేదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన బీసీల మరిచిందని, బీసీలతో ఎమ్మెల్సీ కవితలకు ఏమి సంబంధమని అడిగే ముందు రేవంత్‌రెడ్డి బీసీ కాకుండా ఎన్నికల సమయంలో బీసీల పాట ఎందుకు పాడారని ప్రశ్నించారు. కుల కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం చేసిన సర్వే కావడంలోనే చాలా మంది సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొనలేదన్నారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

నవాజ్, బీఆర్ఎస్వీ నాయకుడు

గజ్వేల్, డిసెంబర్ 29: ప్రభుత్వానికి గురుకుల విద్యపై పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తుందని పదుల సంఖ్యలో విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోతున్నా పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు నవాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో 57 మంది పేద విద్యార్థులు కలుషిత ఆహారం, పాముకాటుతో ప్రాణాలు కొల్పోతే కనీసం ప్రభుత్వంలో చలనం లేదన్నారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు.

పేకాట రాయళ్ల అరెస్టు

తొగుట, డిసెంబర్ 29 : పేకాట అడుతున్న అరుగురిని అరెస్టు చేసి సంఘటన తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేటలో ఆదివారం చోటు చేసుకుంది. తొగుట ఎస్సై రవికాంతారవు, టాస్క్ ఫోర్స్ పోలీసులే తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పేకాట అడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. సిద్దిపేట టాస్క్ ఫోర్సు, తొగుట పోలీసులు కలిసి సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడి చేసి అరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.20 వేల నగదు, 5 మోటర్ సైకిళ్లు 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠకులకు సహకారం అందిస్తాం..

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 29 : భవిష్యత్‌లో పాఠకులకు అన్ని వసతులు, సౌకర్యాలను కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. సిద్దిపేట పాఠ గ్రంథాలయాన్ని ఆదివారం ఆకస్మికంగా సం దర్శించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట లైబ్రేరియన్ దాసరిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్, డిసెంబర్ 29 : యాసంగిలో మొక్కజొన్న పంట సాగు చేసే రైతులు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న మొక్కజొన్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగరాజు రెడ్డి కోరారు. హుస్నాబాద్‌లోని గోదాంగడ్డ వద్ద గల వ్యవసాయ కార్యాలయంలో విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. కావాల్సిన రైతులు పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్‌లతో రావాలని సూచించారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు

మర్కూక్, డిసెంబర్ 29 : గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు మర్కూక్ ఎస్సై దామోదర్ తెలిపారు. మండలంలోని పాములపర్తి శివారు ప్రాంతంలో ఆరుగురు యువకులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 130 గ్రాముల గంజాయిని స్వా ధీనం చేసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా గంజాయి కలిగి ఉన్నా విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

కేసీఆర్ సర్కారులో సాగునీళ్లు.. ఇప్పుడు కన్నీళ్లు

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌లో మల్లన్నసాగర్ కాల్వలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- మల్లన్నసాగర్ కాల్వలను పరిశీలించిన ఎమ్మెల్యే

దుబ్బాక, డిసెంబర్ 29 : కేసీఆర్ సర్కారులో రైతులకు సాగునీళ్లు అందించి అండగా ఉంటే.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మండలంలో మల్లన్న సాగర్ కాల్వలను ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ సర్కారులో కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ బీడు భూములను సస్య శ్యామలంగా మార్చితే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సాగునీరు సరఫరా చేయకుండా కన్నీళ్లు పెట్టిస్తుందని మండిపడ్డారు. దుబ్బాక నియోజకవర్గంలో తరపున మల్లన్న సాగర్‌లో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ, ఆ నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దుబ్బాక సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ రైతులకు రైతుబంధు, రుణమాఫీ అమలులో విఫలమైందన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రొట్టే రాజమౌళి, కడతల రవీందర్‌రెడ్డి, కొత్త కిషన్‌రెడ్డి, శేర్ల కైలాశ్, ఎల్లారెడ్డి, భూంరెడ్డి, కృష్ణ, వంశీ, తదితరులు ఉన్నారు.

యాసంగి పంటల సాగుకు నీరు అందించాలి

రాయపోల్,డిసెంబర్ 29 : యాసంగి పంటల సాగుకు నీరు అందించి రైతులను అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అది వారం మండలంలోని మంతూ ర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చంద్రం కుమారుడి నూత వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట్ కాల్వల ద్వారా పంటలకు సాగ నీరు అందిస్తే సస్య శ్యామలం అవుతుందన్నారు. ప్రాజెక్ట్‌లో నీళ్లున్నా రైతులకు సాగ నీరు అందివలేని స్థితితో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అయన విమర్శించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, మాజీ జడ్పీటీసీ యాదగిరి, రాష్ట్ర యువజన నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, మాజీ కో -ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్, మండల యూత్ నాయకులు శ్రీధర్, భార్గవ్, సంతోశ్ తదితరులు ఉన్నారు.

చలి ప్రభావం నుంచి నారుమడిని రక్షించుకోవాలి

మండల వ్యవసాయాధికారి నరేశ్

రాయపోల్ మండలం రామారంలో రైతు వేసిన నారుమడి

రాయపోల్, డిసెంబర్ 29 : యాసంగిలో చలి ప్రభావం నుంచి నారును కాపాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నారు ఎదగక పోవడం, అకులు పసుపు, ఎరుపు రంగులోకి మారడంతో పాటు కొన్ని సార్లు నారు చనిపోవడం వంటి వాటిపై రైతులు చేపట్టావల్సిన రక్షణ చర్యలు గురించి మండల వ్యవసాయాధికారి నరేశ్ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు.

1) సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలి.

2)రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలతో నారుమడి మిద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలి.

3)జింక్ లోపం వల్ల అకులపై తుప్ప మచ్చలు ఏర్పాడుతాయి. జింక్ సల్ఫేట్ 2 గ్రాముల లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

4)నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకు 2 గ్రాముల కార్బెండాజిమ్, మాంకోజేబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలి.

5)కాండం తొలుచు పురుగు బారి నుంచి కాపాడుకోవడానికి కార్బోఫురాన్ 3 జి గుళికలు ఎకరానికి సరిపడే నారుమడి ఒక కిలో చొప్పున నారుమడిపై చల్లాలి.

6) చలి తీవ్రత ఎక్కువగా ఉండి మంచుతో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు అశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాముల లీటర్ నీటి చొప్పున పిచికారి చేయాలి.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేర్యాల, డిసెంబర్ 29 : మండలంలోని ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్29 : మద్దూరు మండలంలోని సలాఖపూర్ ఉన్నత పాఠశాలలో 2004-2005లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. గురువులను సన్మానించారు. అనంతరం తమ ఆటపాటలతో పూర్వ విద్యార్థులు సందడి చేశారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, డిసెంబర్ 29: హుస్నాబాద్ పట్టణానికి చెందిన మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అయిలేని శంకర్‌రెడ్డి తండ్రి హన్మంతరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ విచ్చేసి మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎండీ అన్వర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు ఇంద్రాల సారయ్య, రమేశ్‌రెడ్డి, ఇంతియాజ్, మోర శ్రీహరి, బొల్లి శ్రీనివాస్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

గుంతల దారి

- కలగానే మిగిలిన డబుల్ రోడ్డు పనులు

రాయపోల్ మండలం బేగంపేట-నాచారం వెళ్లే రహదారి గుంతలమయంగా ఉన్న రోడ్డు

రాయపోల్, డిసెంబర్ 29 : గుంతలదారితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైమద్‌నాగర్ నుంచి వయా రామారం, వడ్డేపల్లి, బేగంపేట మీదుగా నాచారం వరకు రోడ్డు మరమ్మతుల పనులు చేపడుతామని గతంలో అధికారులు, నాయకులు హామీలు ఇచ్చినా నేటికి కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా ఈ రోడ్డుపై వెళ్లాలంటే వాహనదారులు జంకుతున్నారు. తరుచూ ప్రమాదలు కూడా జరుగుతున్నాయి. వడ్డేపల్లి, బేగంపేట నాచారం వరకు రోడ్డుపై అడ్డు గడుగునా గుంతలు ఉండడంతో వాహనదారులకు, ప్రయాణికులకు నారకయతన తప్పడంలేదు. అధ్వానంగా ఉన్న రోడ్డును డబుల్ విస్తరణ పనులు ముమ్మరంగా చేపడుతామని చెప్పి ఏడాది గడుస్తున్నా ఇంత వరకు అమలుకు నోచుకోవడంలేదు. ఈ రోడ్డుపై ములుపులు కూడా ఉండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ రోడ్డు పంచాయతీరాజ్ పరిధిలో ఉండేది. కానీ ప్రస్తుతం ఆర్ అండ్‌బీ శాఖలో ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు మరమ్మతుల పనులు చేయాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

టీచర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గజ్వేల్, డిసెంబర్ 29 : విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రధానోపాధ్యాయుడు రాములు పాఠాలు బోధిస్తున్న సందర్భంలో అయ్యప్పమాలలో ఉన్న విద్యార్థి కాలు తాకిందనే సాకుతో ఉపాధ్యాయుడిపై దాడి చేయడం హేయమైన చర్యఅని డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుడిచే విద్యార్థి కాళ్లు మొక్కించడం సబబుకాదన్నారు. ఇలాంటి దాడులు జరగడం బాధాకరమని తెలిపారు.

తప్పకుండా రెన్యువల్ చేయించుకోవాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ పల్వన్ కుమార్

మాట్లాడుతున్న డాక్టర్ పల్వన్ కుమార్

సిద్దిపేట, డిసెంబర్ 29 : ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలు తమ దవాఖానలకు రెన్యువల్ తోపాటు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో పల్వన్ కుమార్ అన్నారు. అదివారం ఆయన మాట్లాడుతూ దవాఖానల్లో ధరల పట్టికలను డిస్‌ప్లే చేయాలన్నారు. దవాఖానకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి నెలా 1తేదీ నుంచి 5వ తేదీ వరకు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ప్రైవేట్ దవాఖానలు కేసుల వివరాలను ఆరోగ్య సేవల వివరాలను హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో ప్రతి నెలా 2 తేదీలోగా నమోదు చేయాలన్నారు.

ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

గజ్వేల్, డిసెంబర్ 29 : ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గొడుగు శివకుమార్ మృతితో ఆ కుటుంబానికి పదో తరగతి స్నేహితులు అండగా నిలిచారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న శివకుమార్ భార్యకు రూ.18 వేల ఆర్థికసాయం అందజేశారు. నాగరాజు, అనిల్, స్వామి, మహేశ్, బాల్‌రాజు, కృష్ణ, ప్రవీణ్, అజారోద్దీన్, యాదగిరి, రాజు, రమేశ్ తదితరులు ఉన్నారు.

కానిస్టేబుళ్ల కుటుంబాలకు ..

ఆర్థిక సాయం అందజేస్తున్న రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 29 : గజ్వేల్ రోడ్డు ప్రమాదంలో చనిపొయిన కానిస్టేబుళ్ల పరంధాములు, వెంకట్ కుటుంబ సభ్యులను హైదరాబాద్‌కు చెందిన ఈసీఐఎల్ రన్నర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. పోలీస్ కుటుంబ సభ్యులను ఆదివారం ఓదార్చి రెండు కుటుంబాలకు చెరో రూ. 1.50 అందించింది. తోగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై ప్రేమ్‌దీప్, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రఘు, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేశ్, ఆనంద్ మోహన్, మిథున్ పాల్గొన్నారు.

ఉప్పరోనిగడ్డను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 29 : మద్దూరు మండలంలోని వంగపల్లి శివారు గ్రామంగా ఉన్న ఉప్పరోనిగడ్డను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని యాదవ సంఘం మండలాధ్యక్షుడు కొమిరె రామస్వామి యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజల ఇబ్బందులను తొలిగించేందుకు ఉప్పరోనిగడ్డను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషిచేయాలి

ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాల్వ సుజాత

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 29 : ఆర్యవైశ్యులు ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న అందరూ వైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్, రాష్ట్ర ఆర్య వైశ్య మహిళా విభాగం కోశాధికారి కాల్వ సుజాత పిలుపునిచ్చారు. సిద్దిపేటలో తెలంగాణ ఆర్యవైశ్యుల విద్యావేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చట్టసభల్లో వైశ్యుల ప్రాధాన్యత పెరగాలని, అందుకు అందరూ రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు అయిత నాగరాజు, వైశ్య ప్రతినిధులు గంప శ్రీనివాస్, మంకాల నవీన్ కుమార్, రాజేందర్, కూర శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్చిలోపు పీఆర్‌సీ ప్రకటించాలి

మాట్లాడుతున్న పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 29 : కొత్త సంవత్సరంలో మార్చి నెలలోపు ఉపాధ్యాయులందరికీ 50 శాతం పీఆర్‌సీ ప్రకటించి అమలు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్‌టీయూ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో సిద్దిపేట జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విరమింపజేసి వెంటనే వారికి మినిమమ్ స్కేల్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు 'మల్లన్న' ఆలయంలో లక్ష బిల్వార్చన

చేర్యాల, డిసెంబర్ 29 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ఆలయవర్గాలు స్వామి వారికి లక్ష బిల్వార్చన పూజలు నిర్వహించనున్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించేందుకు స్వామి వారు అనుగ్రహించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కల్యాణం మరుసటి రోజు ఆలయ సంప్రదాయం మేరకు లక్ష బిల్వార్చన పూజలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం అనవాయితీ. అనువంశిక వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం స్వామి వారి ఆలయంలో స్పష్టిక్ పుణ్య వచనం, గణపతి పూజ, పంచచార్య పూజలు, రుద్రాభిషేకం, బిల్వార్చన, మహాన్యాసపూర్వక రుద్రాభిషే కం, హారతి, మంత్రపుష్పం, మహా నైవేద్యం తదితర పూజలను అర్చకులు నిర్వహించనున్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఆడెపు చంద్రయ్య

నియామక పత్రం అందుకుంటున్న ఆడెపు చంద్రయ్య

చేర్యాల, డిసెంబర్ 29 : తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఆడెపు చంద్రయ్య నియామక మయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన ఆడెపు చంద్రయ్యను నాయకులు గోనె కిషన్‌రావు, సిరిముల్ల రవీందర్, తులసీదాస్, దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం తదితరులు అభినందించారు.

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

మిరుదొడ్డి, డిసెంబర్ 29 : మద్యం మత్తులో గడ్డి మందును తాగి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండలంలోని ధర్మారం లో చేసుకుంది. ఆదివారం మిరుదొడ్డి ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెప్యాల యు గేంధర్ (30) పెయింటింగ్ పని చేసుకుంటూ తల్లిదండ్రులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. పని చేసిన డబ్బులతో నిత్యం మద్యం తాగడంతో భార్య తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. ఈ నెల 27న మద్యం మత్తులో ఇతరులతో గొడవ పడి అదే రాత్రి గడ్డి మందును తాగాడు. వెంటనే సిద్దిపేట ఏరి యా దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి పరిస్థితి విషమించి